పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

- ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు
- వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంపై అవగాహన



ఉండ్రాజవరం సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు



హాజరైన గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు, పార్టీ శ్రేణులు

ఉండ్రాజవరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అమలు చేస్తున్న పథకాలన్నీ ప్రజలకు తెలియజేసి, ప్రభుత్వ పని తీరును వివరించాలని ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు అన్నారు. మండల కేంద్రమైన ఉండ్రాజవరం సుధీంద్రబాబు కల్యాణ మండపంలో ఆదివారం మండల స్థాయిలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులకు నవంబర్ 9 తేదీన ప్రారంభమయ్యే వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంపై ఎమ్మెల్యే దిశానిర్దేశం చేశారు. ముందుగా టీవీ తెరపై గ్రామాల్లో జరిగిన సంక్షేమం, అభివృద్ధిని అంకెలు, ఫొటోల రూపంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2014 నుంచి 2019 వరకూ గత ప్రభుత్వంలో ప్రజలు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నారన్నారు. చంద్రబాబునాయుడు ఇచ్చిన 150 హామీల్లో కేవలం మూడు మాత్రమే నెరవేర్చారన్నారు. కానీ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చారన్నారు. నవంబర్ 9 నుంచి నియోజకవర్గంలో అన్ని మండల్లాల్లోని ప్రతి గ్రామ సచివాలయంలో సాయంత్రం సమయంలో సీఎం జగన్ నెరవేర్చిన హామీలను ప్రజలకు తెలియపరచాలన్నారు. 18 కేసుల్లో నేరస్తులైన మాజీ సీఎం చంద్రబాబు ఎప్పటికప్పుడు కోర్టుల నుంచి స్టే తెచ్చుకుంటూ కాలం గడుపుతున్నారని, ఏసీబీ కోర్టు రిమాండ్ విధిస్తే, జగన్ అరెస్ట్ చేయించి రిమాండ్ అయ్యేలా చేశారంటూ వ్యాఖ్యానించడం దారుణామన్నారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ పరిశీలకులు చిర్ల రాధయ్య, జెడ్పీటీసీ సభ్యుడు నందిగం భాస్కరరామయ్య, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బూరుగుపల్లి సుబ్బారావు, ఎంపీపీ పొలాటి యల్లారేశ్వరి, మండల వైస్ ఎంపీపీలు నరహరశెట్టి సరోజ, చెట్టే నవీన్, జేసీఎస్ మండల కన్వీనర్ కఠారి సిద్దార్థరాజు, కుర్ని కైకాల బత్తుల కార్పొరేషన్ డైరెక్టర్ కర్రెళ్ల మంగాదేవి, సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

అమర వీరుల త్యాగాలు చిరస్మరణీయం : డీఎస్పీ వర్మ



కొవ్వూరులో రక్తదానం చేస్తున్న డీఎస్పీ వర్మ, సీఐ జగదీశ్వరరావు, సిబ్బంది

కొవ్వూరు: విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు అమర వీరుల త్యాగాలు చిరస్మరణీయమని డీఎస్పీ వీఎస్ఎన్ వర్మ పేర్కొన్నారు. పోలీసు సంస్మరణ వారోత్సవాల ముగింపు సందర్భంగా పట్టణంలో లిటరరీ క్లబ్ కల్యాణ మంటపంలో ఆదివారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో రక్తదానం నిర్వహించారు. డీఎస్పీ వర్మ, పట్టణ సీఐ వి.జగదీశ్వరరావు, రూరల్ ఎస్సై జి.సతీష్, చాగల్లు ఎస్సై సీహెచ్ రమేష్‌లతో పాటు ఇతర సిబ్బంది, స్థానిక యువకులు రక్తదానం చేశారు. కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రి రక్తనిధి సిబ్బంది రక్తాన్ని సేకరించారు. డీసీహెచ్ఎస్ సనత్‌కుమారి, రూరల్ సీఐ వైవీ రమణ, పట్టణ ఎస్సై డి.భూషణం, నగ్గాపాటి శ్రీనివాస్, ఆవుల వాసుపాల్గొన్నారు.

క్లుప్తంగా

క్రీడా సామగ్రి అందజేత



యూత్ సభ్యులకు క్రీడా సామగ్రి అందజేస్తున్న ప్రసాద్

నల్లజర్ల: యువత చదువుతో పాటు క్రీడల్లోను ప్రావీణ్యం సాధించాలని వైఎస్సార్ సీపీ నాయకుడు మద్దిపాటి ప్రసాద్ అన్నారు. ఆదివారం జగన్నాథపురంలో యువ క్రీడాకారులకు వివిధ ఆటలకు సంబంధించిన క్రీడా సామగ్రిని ఆయన అందజేశారు. గ్రామంలో ఏటా సంక్రాంతి సందర్భంగా జిల్లాస్థాయిలో వాలీబాల్, కబడ్డీ, క్రికెట్ పోటీలు నిర్వహిస్తారు. అందుకోసం ముందస్తుగానే ఆ గ్రామ యువకులు ఆయా క్రీడల్లో ప్రాక్టీస్ చేస్తుంటారు. దానికోసం క్రీడాకారులను ప్రోత్సహించేందుకు క్రీడా సామగ్రిని అందజేసినట్టు ప్రసాద్ తెలిపారు.

కోటసత్తెమ్మకు ప్రత్యేక పూజలు

నిడదవోలు రూరల్: తిమ్మరాజుపాలెంలోని కోటసత్తెమ్మ అమ్మవారికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు అప్పారావుశర్మ పర్యవేక్షణలో అమ్మవారికి ప్రత్యేక పుష్పాలంకరణ చేశారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. దర్శనాలు, ప్రసాదం, పూజా టిక్కెట్లు, ఫొటోలు అమ్మకంతో రూ.1,78,457 ఆదాయం వచ్చినట్టు ఆలయ ఈఓ బళ్ల నీలకంఠం(శివ) తెలిపారు.

కేరళలో చర్చిలపై బాంబు దాడులు అమానుషం

కొవ్వూరు: కేరళ రాష్ట్రంలో మూడు చర్చిల్లో బాంబుదాడులకు పాల్పడడం అమానుషమైన చర్య అని మాల మహాసభ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ బొంతా శ్యాంరవిప్రకాష్ విమర్శించారు. ఈ దాడుల్లో ఒక మహిళ మృతి చెందగా 30 మంది వరకు గాయాలపాల య్యారన్నారు. కేంద్రంలో బీజేపీ క్రైస్తవులపై చేస్తున్న దాడులను అరికట్టడంలో విఫలమైందన్నారు. మణిపూర్‌లో ఘటన మరక ముందే కొచ్చిలో ఈ సంఘటన చోటు చేసుకోవడం దారుణమన్నారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ చేసి దోషులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

200 మందికి కంటి పరీక్షలు



శిబిరంలో పరీక్షలు నిర్వహిస్తున్న నిపుణులు

నల్లజర్ల: దూబచర్ల లయన్స్ క్లబ్, పార్ ఇండియా సంస్థల ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. వేమగిరిలోని పరమహంస యోగానంద కంటి వైద్య నిపుణులు 200 మందికి కంటి పరీక్షలు చేసి, మందులు అందించారు. వీరిలో 20 మందిని ఆపరేషన్లకు రిఫర్ చేశారు. వారిని ఆసుపత్రికి తీసుకెళ్లారు. క్లబ్ అధ్యక్షుడు కెల్లావాసు, గ్రామకార్యదర్శి బి.రత్నం, కూచిపూడి ఉదయ భాస్కరావు, ఆచంట సత్యనారాయణ, దూబగుంట్ల రాజారావు తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు తరలిన ముస్లింలు



తాళ్లపూడి నుంచి బయలుదేరిన ముస్లింలు

తాళ్లపూడి: చట్ట సభల్లో తమకు సముచిత స్థానం కల్పించాలని డిమాండ్ చేస్తూ నూరు బాషా దూదేకుల ముస్లింలు చేపట్టిన సింహ గర్జనకు ముస్లిలందరూ గుంటూరుకు ఆదివారం తరలివెళ్లారు. గుంటూరులో జరిగే సభకు తాళ్లపూడి మండలం నుంచి నాలుగు బస్సుల్లో బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

అతివలే అత్యధికం

మండల ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల

నల్లజర్ల: మండలంలో అతివలే అత్యధికంగా ఉన్నారు. స్పెషల్ సమ్మరీ రివిజన్–2024 ఓటర్ల ముసాయిదా జాబితా విడుదలైంది. ఇందులో మండలంలో మొత్తం ఓటర్లు 66,858 మంది ఉండగా, పురుషులు 32,872, స్త్రీలు 33,985 మంది ఉన్నారు. ఒక ట్రాన్స్‌జెండర్ ఉన్నారు. పురుషుల కంటే 1,113 మహిళ ఓటర్లే ఎక్కువగా ఉన్నాయి. అన్ని గ్రామ సచివాలయాల వద్ద ఓటర్ల జాబితాలు ప్రదర్శించినట్టు తహసీల్దారు కిశోర్‌కుమార్ తెలిపారు. ఈ జాబితాలలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే డిసెంబర్ 9వ తేదీలోగా తెలియజేయాలని ఆయన తెలిపారు. దీనిపై నవంబరు 4, 5 తేదీల్లోను, డిసెంబరు 2, 3 తేదీల్లో ప్రతి బూత్‌లో అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తారన్నారు. ఇందులో భాగంగా అభ్యంతరాలు స్వీకరిస్తారన్నారు. వచ్చిన అభ్యంతరాలను డిసెంబర్ 27వ తేదీలోపు పరిశీలించి, తుది ఓటర్ల జాబితాను 2024 జనవరి 5న ప్రకటిస్తామన్నారు.

విద్యార్థినులకు ఆర్థిక సాయం



విద్యార్థినులకు సాయం అందజేస్తున్న మానవత సంస్థ సభ్యులు

నల్లజర్ల: ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాకినాడలో ఎంసీఏ చదువుతున్న అచ్చన్నపాలెం గ్రామానికి చెందిన బచ్చు శ్రీసత్యమాధవికి ఫీజు నిమిత్తం రూ.16,800, తణుకు ఎస్‌కేయస్‌డీ కళాశాలలో చదువుతున్న మార్లెళ్లమూడికి చెందిన విద్యార్థిని పెనుమాక సాధనహెప్సీబాకు రూ.10 వేలు మానవత సంస్థ ఆదివారం ఆర్థిక సాయం అందించింది. సంస్థ నెలవారీ సమీక్షా సమావేశం నల్లజర్లలో జరిగింది. వివిధ అంశాలపై చర్చించారు. సంఘ సభ్యులుయస్.రాజేంద్రప్రసాద్ సూచన మేరకు కష్టాల్లో ఉన్న బాధితులకు కనీసం రూ.4వేలు అందించాలని సూచించారు. సభ్యులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. అనంతరం కమిటీ సభ్యుల సూచన మేరకు ఇద్దరి విద్యార్థినుల విద్య కోసం ఆర్థిక సాయం అందించారు. సమావేశంలో జిల్లా సమన్వయకమిటీ చైర్మన్ కండెపు వెంకటసూర్యనారాయణ, మండల శాఖ అధ్యక్షులు ఐడీవీ అప్పారావు, భోగవల్లి వెంకట సుబ్బారావు, గుత్తికొండవరప్రసాద్, గుళ్ళపూడి వెంకటరత్నం, పాతూరి సత్యనారాయణ, దావులూరి చిరంజీవి, ఉప్పాడ కామేశ్వరావు, ఝాన్సీరాణి, గుండు త్రినాథరావు తదితరులు పాల్గొన్నారు.

జలజీవన్ మిషన్ నిధుల మంజూరు

దేవరపల్లి: మండలంలోని 15 గ్రామాలకు రెండో విడత జలజీవన్ మిషన్ నిధులు రూ.3.89 కోట్లు మంజూరైనట్టు ఎంపీపీ కేవీకే దుర్గారావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పనులను నామినేషన్ పద్ధతితో కేటాయిస్తారని, ఇంకా పనులు ప్రారంభించుకోవచ్చని ఆయన తెలిపారు. మరిన్ని వివరాల కోసం ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను సంప్రదించాలని ఆయన తెలిపారు. గ్రామాల వారీగా మంజూరైన నిధులు వివరాలు ఈ విధంగా ఉన్నాయి. బందపురానికి 4.10 లక్షలు, చిన్నాయగూడెంకు రూ.15.10 లక్షలు, దేవరపల్లికి రూ.35.30 లక్షలు, దేవరపల్లిలోని చంద్రబాబు కాలనీకి రూ.16.10 లక్షలు మంజూరయ్యాయన్నారు. సుబ్బారాయపురానికి రూ.4 లక్షలు, దుద్దుకూరుకు రూ.55.20 లక్షలు, గౌరీపట్నానికి రూ.53.90 లక్షలు, కొండగూడెంకు రూ.14.20 లక్షలు, క్రిష్ణంపాలెంకు రూ.6.60 లక్షలు విడుదలయ్యాయన్నారు. కురుకూరుకు రూ.2.10 లక్షలు, లక్ష్మీపురానికి రూ.24.80 లక్షలు, పల్లంట్లకు రూ.46.60 లక్షలు, త్యాజంపూడికి రూ.48.40 లక్షలు, యాదవోలుకు రూ.27.60 లక్షలు, యర్నగూడెంకు రూ.35.60 లక్షలు మంజూరైనట్టు ఆయన తెలిపారు.

కొనసాగుతున్న తనిఖీలు

గోపాలపురం: స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో నిర్వహిస్తున్న సామాజిక తనిఖీలు ఆదివారం కూడా కొనసాగాయి. వైఎస్సార్ క్రాంతి పథకం ద్వారా మండల సమాఖ్య, గ్రామ సమాఖ్యలకు అందించిన రుణాల రికార్డులు పరిశీలించినట్టు ఎస్ఆర్పీ బి.సూర్యనారాయణ తెలిపారు. గ్రామ సమాఖ్య ద్వారా తీసుకున్న అప్పులను సకాలంలో చెల్లించి పావలా వడ్డీలు పొందాలని సూచించారు. పరిశీలించిన రికార్డు వివరాలు జిల్లా ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు. డీఆర్పీ సీహెచ్‌వై నాయుడు, ఏపీఎంలు శ్రీనివాసబాబు, మండల సమాఖ్య అధ్యక్షురాలు వింత శ్రావణి సిబ్బంది పాల్గొన్నారు.

నూతన కమిటీల ప్రమాణ స్వీకారం



ప్రమాణ స్వీకారం చేస్తున్న విశ్వబ్రాహ్మణ, కార్పెంటర్ సంఘాల నూతన కమిటీ సభ్యులు

నల్లజర్ల: సంఘాలు ఏర్పాటు చేసుకోవడంతో పాటు అవి నిర్మాణాత్మక పాత్ర పోషించాలని పలువురు వక్తలు సూచించారు. స్థానిక మండల విశ్వబ్రాహ్మణ, కార్పెంటర్ సంఘాల నూతన కమిటీల ప్రమాణ స్వీకారం అచ్చన్నపాలెంలో కాకర్ల గంగరాజు కల్యాణ మండపంలో ఆదివారం జరిగాయి. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘ అధ్యక్షుడు నక్కా చైతన్యశ్రీనివాస్ మాట్లాడుతూ సంఘాలు ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో పురోగతి సాధించాలన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి శివశ్రీ, జిల్లా గౌరవ అధ్యక్షుడు లక్కోజు సత్యనారాయణ, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ లక్కోజు రాజగోపాలచారి తదితరులు మాట్లాడుతూ సంఘాలన్నీ ఏకత్రాటిపైకి వచ్చి తమ హక్కులను కాపాడుకోవాలన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షుల సమక్షంలో నూతన కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. విశ్వబ్రాహణ సంఘ అధ్యక్షుడిగా దాసు కనకాచార్యులు, కార్యదర్శిగా బల్లంకి చిట్టిబాబు, కోశాధికారి కొడపాక జగన్‌తో పాటు సభ్యులు, కార్పెంటర్ సంఘానికి అధ్యక్షుడిగా రాయలవరపు నాగవెంకటసత్యనారాయణ, కార్యదర్శిగా దాసు వెంకటసుబ్బారావు, కోశాధికారిగా విస్సాకోడేటి సత్యనారాయణతో పాటు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో రాయలవరపు పోతురాజు, దాసు వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ నూతన కమిటీ ఎన్నిక



సమావేశంలో పాల్గొన్న ఉపాధ్యాయులు

చాగల్లు: ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ చాగల్లు మండల శాఖ నూతన కౌన్సిల్ సమావేశం మండల సహా అధ్యక్షుడు టి.సత్తిరాజు అధ్యక్షతన చాగల్లులో అశోకనగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఆదివారం జరిగింది. ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు పి.జయకర్ విచ్చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు కృషి చేయాలని, రాబోయే ఎన్నికలలో జీపీఎస్‌ను రద్దు చేసి పాతపెన్షన్‌ను అమలు చేస్తామని స్పష్టమైన హామీ ఉంటుందో వారికే మా మద్దతు ఉంటుంది అని పిలుపునిచ్చారు. జిల్లా కార్యదర్శి రమేష్ మాట్లాడారు. తొలుత నిర్వహించిన ఎన్నికల్లో మండల నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా జెల్ల రాజశేఖర్, పిట్టా రవివర్మ, గౌరవ అధ్యక్షుడిగా టి.నారాయణరావు సహాధ్యక్షుడిగా టి.సత్తిరాజు, ఆర్‌కే ప్రియదర్శిని కోశాధికారిగా వై.నాగరాజు, ఆడిటర్‌గా ఇ.రవికుమార్, జిల్లా కౌన్సిలర్ గా పిల్లి శ్రీనివాసమూర్తి, జి.శ్రీహరి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



బాధితులకు చెక్కులను అందిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు

ఉండ్రాజవరం: ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు ఆదివారం లబ్ధిదారులకు అందజేశారు. స్థానిక సుధీంద్రబాబు కల్యాణ మండపంలో జరిగిన కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే ఐదుగురు బాధితులు ఆయిశెట్టి ఈశ్వరరావు, యల్లమిల్లి ఉదయ్‌కిరణ్ (వెలగదుర్రు), గుమ్మడి సువార్త (తాడిపర్రు), ఆబోతు దేవిడ్‌రాజు (ఉండ్రాజవరం), బస్వా ఏసు (పాలంగి) లకు సుమారు రూ.2.26 లక్షల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వెలగదుర్రు, తాడిపర్రు, ఉండ్రాజవరం, పాలంగి, కె.సావరం వైసీపీ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

మల్లిపూడి చారిటబుల్ ట్రస్టు సేవలు అభినందనీయం



లబ్ధిదారులకు సొమ్ము అందజేస్తున్న కాశీవిశ్వనాథ్

కొవ్వూరు: నిరుపేదలకు ఉచిత ఆహారం, ఉపాధి, న్యాయ సహాయం, వైద్య సేవలు అందించడంలో మల్లిపూడి చారిటబుల్ ట్రస్టు చేస్తున్న సేవలు అభినందనీయం అని వైఎస్సార్ సీపీ మాజీ మండల కన్వీనర్ ముళ్లపూడి కాశీ విశ్వనాథ్ పేర్కొన్నారు. ధర్మవరంలో ఆదివారం ఆ ట్రస్టు ఆధ్వర్యంలో ఎనిమిది మందికి రూ.7,500 చొప్పున మెడికల్ పింఛన్లను కాశీ విశ్వనాథ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఎంపీటీసీ సభ్యురాలు జొన్నకూటి రోహిణి కోమలి, జొన్నకూటి నాగేశ్వరరావు, కొయ్యే ప్రభాకర్, జలాది రవికుమార్, ట్రస్టు ప్రతినిధి మల్లిపూడి ధనరాజు, కాంగ్రెస్ నాయకులు జొన్నకూటి రవికుమార్, తానేటి రమేష్, మొగంటి శ్రీను, దశిక దాసు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి చేసిన వారిని శిక్షించాలి



కొవ్వూరులో ఆర్టీసీ గ్యారేజీ ఎదుట ధర్నా చేస్తున్న ఆర్టీసీ ఉద్యోగులు

కొవ్వూరు: కావలి ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి చేసిన దోషులను తక్షణం శిక్షించాలని కోరుతూ ఆర్టీసీ ఉద్యోగులు జేఏసీ ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ గ్యారేజీ ఎదుట ఆదివారం సాయంత్రం ధర్నా నిర్వహించారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ ఆందోళన చేపట్టామని జేఏసీ నాయకులు శివ తెలిపారు. ఉద్యోగులంతా నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. డ్రైవర్‌పై దాడికి పాల్పడిన వ్యక్తులను తక్షణం అరెస్ట్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు. ఎ.రాజు, ఎంవీ రామారావు, టీవీ రాజు, వీకేఎం స్వామి, కేఎస్ వాసు, ఎస్ఎస్ వాసు, కె.సుబ్రహ్మణ్యం, కె.సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

నవంబర్‌లో అంతర్ జిల్లాల కబడ్డీ పోటీలు



కబడ్డీ క్రీడాకారులు

నిడదవోలు: పట్టణంలోని సెయింట్ ఆంబ్రోస్ హైస్కూల్ క్రీడా మైదానంలో వచ్చే నెల 04, 05, 06 తేదీల్లో జరగనున్న 67వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అంతర్ జిల్లాల కబడ్డీ అండర్–19 బాల, బాలికల టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్టు ఎస్‌జీఎఫ్ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.జయరాజు తెలిపారు. ఈ రాష్ట్రస్థాయి టోర్నమెంట్‌లో రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి బాల, బాలికల జిల్లా జట్లు పాల్గొంటాయన్నారు. మూడు రోజుల పాటు జరగనున్న ఈ పోటీలకు అన్ని ఏర్పాట్లు చేసినట్టు ఆయన తెలిపారు. దీనిలో ఎంపికైన క్రీడాకారులను డిసెంబర్‌లో ఢిల్లీలో జరగనున్న జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు మన రాష్ట్ర జట్టుకు ఎంపిక చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల సంఘ ప్రధాన కార్యదర్శి ఎస్.నాగరాజు, కొవ్వూరు జోన్ వ్యాయామ ఉపాధ్యాయుల సంఘ అధ్యక్షులు సీహెచ్ సతీష్ కుమార్, పి.శ్రీనివాస్, ఏడీ ప్రసాద్, గంగాధర్, భాస్కర్, జగదీష్, రాజు స్వామి, ఇంజే శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు గురుస్పందన పురస్కారాలు

కంబాలచెరువు: ఏలూరులో ఆదివారం జరిగిన గురుస్పందన కార్యక్రమంలో జిల్లాకు చెందిన ఉపాధ్యాయులకు పురస్కారాలు అందజేశారు. ఆ వివరాలను జిల్లా స్పందన ఈదా ఇంటర్ నేషనల్ ఫౌండేషన్ అధ్యక్షుడు కె.సతీష్ బాబు తెలిపారు. ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ, ఏలూరు జిల్లా డీఈవో శ్యామ్ సుందర్ చేతుల మీదుగా పురస్కారాలు ప్రదానం చేశారన్నారు. జిల్లాలోని వెదుళ్లపల్లి పాఠశాలకు చెందిన కె.ఝాన్సీ, హుకుంపేటకు చెందిన జి.జ్యోతి, సీతానగరానికి చెందిన కె.నాగేశ్వరరావు, రాజమహేంద్రవరానికి చెందిన ఐ.రాజ్ కుమార్, కడియానికి చెందిన ప్రేమ్ చంద్, సువర్ణ పురస్కారాలు అందుకున్నారన్నారు. ఈదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ సంస్థ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి, సమాజంలో గురువులపై తమకున్న గౌరవ భావాన్ని చాటి చెప్పారన్నారు.

రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు కావేరి

నిడదవోలు: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని ఎ.కావేరి ఎంపికైనట్టు హెచ్‌ఎం చెరుకూరి పద్మ తెలిపారు. అండర్ –17 బాలికల విభాగంలో తాడేపల్లిగూడెంలో నిర్వహించిన జిల్లా స్థాయి చెస్ పోటీలలో తృతీయ స్థానం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించిందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని కావేరితోపాటు పీడీ శాంతిలను పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ రౌతు రాణి, ఉపాధ్యాయులు అభినందించారు.

డిజిటల్ అసిస్టెంట్లు పారదర్శకంగా పనిచేయాలి

గోపాలపురం: డిజిటల్ అసిస్టెంట్లు వృత్తిలో పారదర్శకంగా పనిచేయాలని ప్రభుత్వ నిధులు సక్రమంగా వినియోగించాలని జిల్లా పంచాయతీ రాజ్ ఎస్‌ఈ ఏబీవీ ప్రసాద్ సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆదివారం మండలంలోని డిజిటల్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఈ ప్రసాద్ మాట్లాడుతూ డిజిటల్ అసిస్టెంట్లు తమ పరిధిలో ప్రభుత్వం మంజూరు చేసిన భవన నిర్మాణాల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలన్నారు. గోపాలపురం సబ్‌డివిజన్‌లో మంజూరైన భవనాలకు సంబంధించి రికార్డులు ఎప్పటికప్పుడు తయారు చేయాలని, పనుల్లో నాణ్యతను గుర్తించాలన్నారు. పనులను పర్యవేక్షించాలని సూచించారు. గోపాలపురం సబ్‌డివిజన్ డీఈ బి. బాలకృష్ణ, డివిజన్ పరిధిలోని గోపాలపురం, దేవరపల్లి, నల్లజర్ల, ద్వారకాతిరుమల మండలాల ఏఈలు బి.వినోద్‌కుమార్, మురళీకృష్ణ, డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

వైభవంగా దుర్గాదేవి ఊరేగింపు



అమ్మవారిని పూల వాహనంలో ఊరేగిస్తున్న భక్తులు

దేవరపల్లి: దసరా మహోత్సలు ముగియడంతో స్థానిక పల్లపువీధి రామాలయం వద్ద ఏర్పాటు చేసిన కనకదుర్గాదేవి అమ్మవారి ప్రతిమను ఆదివారం దేవరపల్లి పురవీధుల్లో వైభవంగా ఊరేగించారు. ప్రత్యేకంగా తయారు చేసిన కాళికామాత వాహనంపై అమ్మవారి ప్రతిమను ఉంచి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పురవీధుల్లో ఊరేగించారు. బుట్టబొమ్మలు, కాళికామాతలు, గరగనృత్య ప్రదర్శనలో నడుమ ఊరేగింపు ఉత్సాహంగా సాగింది. భక్తులు అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. ఊరేగింపు అనంతరం అమ్మవారి ప్రతిమను నిమజ్జనం చేశారు.

గురుకులం విద్యార్థినుల ప్రతిభ

రాజమహేంద్రవరం రూరల్: సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్‌మెంట్ అండ్ రీసెర్చ్ నిర్వహించిన నేషనల్ లెవల్ టాలెంట్ సెర్చ్ కాంపిటేషన్ 2023–24లో బొమ్మూరులోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకులం విద్యార్థినులు ప్రతిభను చాటారని ప్రిన్సిపాల్ ఏ.వాణీకుమారి తెలిపారు. కళారంగ్ అవార్డు విజేతలుగా 8వ తరగతి విద్యార్థిని బి.పూజిత (డ్రాయింగ్ అండ్ పెయింటింగ్), 10వ తరగతి విద్యార్థిని ఎస్.భవాని, ఆరో తరగతి విద్యార్థిని పి.వర్షిత (హ్యాండ్ రైటింగ్) బంగారు పతకాలు సాధించారు. అలాగే పోటీలో పాల్గొన్న 85 మంది విద్యార్థినులు పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు సాధించారు.

పొట్టి శ్రీరాములు పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శిగా కాళీకృష్ణ

దేవరపల్లి: చెన్నై నగరం కేంద్రంగా జాతీయ స్థాయిలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న పొట్టి శ్రీరాములు పవిత్ర స్మృతి పరిరక్షణ సమితి రాష్ట్ర కమిటీ సంయుక్త కార్యదర్శిగా దేవరపల్లికి చెందిన ఆర్యవైశ్య సంఘం నాయకుడు శ్రీకాకొళపు కాళీకృష్ణ నియమితులయ్యారు. ఈ మేరకు సమితి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు జి. వేణుగోపాల్ నియామక పత్రం అందజేశారు. ఆర్యవైశ్య యువజన సంఘం, అఖిల భారత ఆర్యవైశ్య సంఘంలో పలు పదవులు నిర్వహించినట్టు కాళీకృష్ణ తెలిపారు.